బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

బీఆర్ఎస్ అధినేత ఆత్మీయ సమావేశంలో పుట్ట మధూకర్

పెద్దపల్లి, జూలై 2(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్లతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఐదేళ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్ల అందరికీ కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల కోసం పని చేసే వాళ్లు నిజమైన నాయకులన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌దే అధికారమని జడ్పీ చైర్మన్లకు కేసీఆర్ వివరించారు. అనంతరం జడ్పీ చైర్మన్లను కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

పట్టణాభివృద్ధే లక్ష్యం

పెద్దపల్లి టౌన్, జూలై 2:పట్టణాభివృద్ధేల పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీలోని 4,23వ, వార్డుల్లో పర్యటించి వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. పట్టణంలో తాగు నీటితోపాటు డ్రైనేజీ, రోడ్లు లాంటి మౌలిక వసతుల కల్పనకు అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులున్నా నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావలని సూచించారు. లేదా కౌన్సిలర్ల దృష్టికి తెవాలని కోరారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మెనేజర్ శివప్రసాద్, నాయకులు నూగిల్ల మల్లయ్య, కొలిపాక సంపత్, అమ్రిశ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సయ్యద్ మస్రత్, శ్రీకాంత్, సుధాకర్, శ్రీమన్నారాయణ, మహిళలు సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు భరోసా కోసం తీర్మానం

ధర్మారం,జూలై2: పత్తిపాక సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పదెకాల వరకు భూమి ఉన్న రైతులకు,కౌలు రైతులకు సాయం రైతు భరోసా సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుసునూటి శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా సహకారి అధికారి రామానుజాచార్యులు, మానిటరింగ్ సత్యనారాయణ,డైరెక్టర్లు బద్దం రవీందర్ రెడ్డి,జంగం సతీష్,భైర రాయమల్లు,నిమ్మ మల్లయ్య,కొండ సులోచన,ఏఈవో శివ కుమార్,విండో సీఈవో బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీ-3లో అంతర్జాతీయ శిక్షణ బృందం పర్యటన

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 2 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టును అంతర్జాతీయ శిక్షణ బృందం మంగళవారం సందర్శించింది. భారతీయ సాంకేతిక, ఆర్థిక సహకార, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, పర్యావరణ ప్రభావ అంచనా అభివృద్ధి ప్రాజెక్టులు, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పర్యావరణ ప్రభావ అంచనాపై కార్యక్రమంలో భాగంగా ఓసీపీ-3 ప్రాజెక్టును స్టడీ టూర్ కోసం విదేశీ బృందం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ శిక్షణలో ఆఫ్రికా దేశాలు, మిడిల్ ఈస్ట్ దేశాలు, శ్రీలంక, ఇరాక్, తజకిస్థాన్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి సీనియర్ నిపుణులు, 21దేశాల నుంచి 31మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఓసీపీ-3 వ్యూపాయింట్ ద్వారా క్వారీలో జరుగుతున్న పనులను, బ్లాస్టింగ్ చేసే విధానం, సమ్మర్ స్టోరేజ్, సీహెచ్‌పీల నుంచి బొగ్గు రవాణా తదితర వాటిని పరిశీలించారు. ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వారికి క్లుప్తంగా వివరించారు. ఓసీపీ-3 పీవో మధుసూధన్, ఎస్‌వోటు జీఎం ఎన్. వెంకటేశ్వర్‌రావు, ఏరియా ఇంజినీర్ నర్సింహారావు, డీజీఎం(నిమ్) ఎస్‌డీ హుస్సేనీ, మేనేజర్ డీ రమేశ్, పర్యావరణ అధికారి సురేశ్ బాబు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో భాగస్వాములు కావాలి

జూలపల్లి : సన్మానగ్రహీతలతో ఎమ్మెల్యే విజయరమణారావు

ధర్మారం : ఎంపీపీ కరుణశ్రీని సన్మానిస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

ఎలిగేడు : మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భానుప్రసాదరావు

జూలపల్లి, జూలై 2 : పదవులున్నా, లేకున్నా ప్రజాక్షేత్రంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు సూచించారు. జూలపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన మంగళ వారం చివరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు వేర్వేరుగా హాజరయ్యారు. మండల పరిషత్ సభ్యులను సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఐదేండ్ల పాలనకు గుర్తుగా జ్ఞాపికలు అందిం చి, అభినందనలు తెలిపారు. జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజా సేవలలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. పార్టీల కతీతంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ప్రజల వెన్నంటి ఉండే నాయకులను ఎన్నటికి మర్చిపోరని తెలిపారు. వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఎంపీటీసీలు తమ్మడవేని మల్లేశం, దండె వెంకటేశం, కత్తెర్ల శ్రీనివాస్, అమరగాని మమత, మారుపాక శ్రీలత, పల్లె స్వరూప, గొట్టెముక్కుల రజినీ, కోఆప్షన్ సభ్యుడు లాల్‌మహ్మద్, మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, తహసీల్దార్ బషీరొద్దీన్, జూలపల్లి, చొప్పదండి ఎంపీడీవోలు పద్మజ, వేణుగోపాల్‌రావు, ఏవో ప్రత్యూష, ఎంఈ వో కవిత, వైద్యాధికారులు సంపత్‌రెడ్డి, అజహరొద్దీన్, ఏఈలు అశోక్, సుమలత, బీఆర్ఎస్ నేత నల్ల మనోహర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ధర్మారం, జూలై 2: పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కరానికి తన వంతుగా కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. ధర్మారంలో మండల పరిషత్, సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్‌లను వేర్వేరుగా ఆయన ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ అధ్యక్షతన జరిగిన చివరి సర్వసభ్య సమావేశానికి విప్ హాజరయ్యారు. ఐదేళ్ల పాటు మండల ప్రజలకు సేవలు అందించిన పాలకవర్గాన్ని, ఎంపీపీ కరుణశ్రీని అభినందించారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన ధర్మారం మండలాన్ని అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా సమావేశంలో పలు శాఖల వారీగా సమస్యలపై చర్చించారు.

సేవలు అందించాం

ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలకు సేవలందించామని, సమస్యలు పరిష్కరించడం ఎంతో సంతృప్తికరంగా ఉందని ఎంపీపీ కరుణశ్రీ పేర్కొన్నారు. తనను ఎంపీ టీసీగా గెలిపించి, ఎంపీపీ పదవిని అధిష్టించడానికి ఓట్లు వేసి సహకరించిన పైడి చింతలపల్లి, కానంపెల్లి గ్రామస్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పాలకవర్గ సభ్యులను మండల పరిషత్ తరపున సన్మానించారు. ఎంపీపీ కరుణశ్రీ, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మిట్ట తిరుపతి, ఎంపీటీసీలు కట్ట సరోజ, మోతె సుజాత, బెల్లాల రోజారాణి, తాళ్లపల్లి భద్రమ్మ, భూక్య సరిత,కాదాసి శంకరమ్మ, తుమ్మల రాంబాబు, గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, దాడి సదయ్య, బద్దం అజయ్ పాల్ రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ తదితరులను విప్ సన్మానించి అభినందించారు. ఎంపీపీని వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు, మాజీ సర్పంచులు సత్కరించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాం రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపీఓ రమేశ్, వివిధ శాఖల అధికారులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు,డైరెక్టర్లు, సీఈవో మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందాలి

ఎలిగేడు, జూలై 2: ప్రజాప్రతినిధులు తమ పదవీ కాలంలో ప్రజలతో కలివిడిగా ఉంటూ, పార్టీలను పక్కన పెట్టి పనిచేసినప్పుడే ప్రజలు గుర్తించి, ఆదరిస్తారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాదరావు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి వారు వేర్వేరుగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు మండల పరిషత్ గ్రాంటుతో చేపట్టే ఆధునికీకరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత మండలంలోని ప్రజాప్రతినిధులను, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని వేర్వేరుగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర రావు, తహసీల్దార్ జే స్వర్ణలత, ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహనరావు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

భూ సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, జూలై 2: జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం, వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ సంబంధించిన భూ సర్వే ప్రక్రియ వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీ.వీ. శ్యామ్ ప్రసాద్‌లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో భూసర్వేపై మండల సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ వివాదాల పరిష్కారం కోసం సరిహద్దు సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్టీపీ సీ భూ సేకరణ నిమిత్తం సదరు భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియజేస్తూ ఎంజాయ్మెంట్ సర్వే రైతుల వారిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశంలో భూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సోలార్ లైట్ల ఏర్పాటుపై హర్షం

గోదావరిఖని, జూలై 2: రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయడంపై మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామంలో సోలార్‌లైట్లు బిగించాలని సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్‌కు విన్నవించగా సోలార్ లైట్లను మంజూరు చేసిన జీఎంకు ఆమె ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపింది.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

మంథని, జూలై 3: పట్టణ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ సూచించారు. మంథని మున్సిపల్ 5వ వార్డు పరిధిలోని శ్రీరాంనగర్‌లో పారిశుధ్య నిర్వహణ, శ్రీపాద కాలనీలోని నర్సరీ మొక్కలను, బొక్కలవాగు ఆనుకొని ఉన్న మెయిన్ డ్రైనేజీ సిస్టమ్స్ అదనపు కలెక్టర్ అరుణశ్రీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. అదే విధంగా మున్సిపాలిటీ పలు అభివృద్ధి పనులు, నూతన మున్సిపాలిటీ భవనం కోసం గంగాపూర్ లోని స్థలాన్ని పరిశీలించడంతో పాటు ఇంటిగ్రేట్ మార్కెట్ స్థలాన్ని సైతం ఆమె పరిశీలించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురలో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పట్టణ అభివృద్ధి కోసం చేపట్టబోయే పలు అభివృద్ధి పనులపై కార్యాలయంలో చర్చించారు. మంథని పట్టణ అభివృద్ధి కోసం జరుగుతున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కమీషనర్ గుట్టల మల్లిఖార్జున స్వామి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మ రమేష్, గుండా విజయలక్ష్మి పాపారావులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై చర్చిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

కారు ఢీకొని వృద్ధురాలి మృతి

పెద్దపల్లిరూరల్, జూలై 2: పెద్దపల్లి మండలం పెద్దకల్వల సమీపంలో మంగళవారం రాత్రి రోడ్డు దాటుతున్న ఓ వృద్ధురాలిని వేగంగా వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి తుమ్మల రామారం మండలం పిల్లికుండ్ల తండాకు చెందిన దారావత్ సత్తమ్మ(60) ఎల్లిగడ్డలు, ఉల్లిగడ్డల వ్యాపారం చేసుకునేందుకు వచ్చింది. పెద్ద కల్వలలో నివాసం ఉంటూ వ్యాపారం చేసుకుంటున్నది. ఈ క్రమంలో రోడ్డు దాటుతున్న సత్తమ్మ గమనించక పోవడం జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో సత్తమ్మ తీవ్ర గాయాల పాలై అక్కడే మృతి చెందింది. మృతురాలి మనుమడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు.

క్విజ్ విజేతలకు బహుమతులు ప్రదానం

రామగిరి,జూలై 2 : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ - 3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల జీఎం కార్యాలయాల ఉద్యోగులకు గత నెల 8న పర్యావరణ పరిరక్షణ అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. మంగళవారం జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు, ఏపీఏ జనరల్ మేనేజర్ కే వెంకటేశ్వర్లు విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం కొంత మంది ఉద్యోగులకు జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్జీ -3 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.వెంకటరమణ, పర్యావరణ అధికారి పీ రాజారెడ్డి, ఫైనాన్స్ ఏజీఎం పీ శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వైవీ శేఖర బాబు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు చర్యలు

మంథని, జూలై 2: గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంథని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంథనిలోని బోయినిపేటలో మంగళవారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినిపేటలోని దుబ్బ గూడెం, తెనుగుగూడెం, గొల్లగూడెం వాడల్లోని వాహనాలను తనిఖీ చేశారు. వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి విక్రయించినా, సేవించినా నేరమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.మంథని, ముత్తారం, రామగిరి ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

రామగిరి, జూలై 2: భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓసీపీ-1,2లలో ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓబీ వెలికితీత పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, పీవోలు రాధాకృష్ణ, రాజేందర్, ఇంజనీర్ శేఖర్ బాబు, సేఫ్టీ ఆఫీసర్ వెంకటరమణ, డీజీఎం చంద్రశేఖర్, సర్వే అధికారి జనార్ధన్ రెడ్డి, పర్యావరణ అధికారి రాజారెడ్డి, పీఎం రవీందర్ రెడ్డి, ఇంజనీర్లు శ్రీనివాస్, నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, రామారావు, నాణ్యత అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

పద్మశాలీల సన్మానం

జూలపల్లి, జూలై 2: జూలపల్లి జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్‌ను శ్రీ భక్త శివ మార్కండేయ స్వామి ఆలయంలో మంగళవారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. సంఘం గ్రామాధ్యక్షుడు మేర్గు రమేశ్, ప్రధాన కార్యదర్శి సిరిపురం సత్యం, సహాయ కార్యదర్శి సంబారి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కోడూరి రాజేశ్వర్, కొండ సత్యనారాయణ, కోశాధికారి మేర్గు కన్కయ్య, కార్యనిర్వహణ కార్యదర్శి బైరి భూమయ్య, నాయకులు అందె రాజయ్య, ఉప్పుల తిరుపతి, దీకొండ పోశాలు, రుద్దుల రాజేశం, దీకొండ ఆంజనేయులు పాల్గొన్నారు.

మళ్లీ కూలిన ఓడేడు బ్రిడ్జి గర్డర్లు

ముత్తారం, జూలై 2: మండలంలోని ఓడేడు-జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి గర్డర్లు గాలివాన బీభత్సానికి మరోసారి నేలకూలాయి. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా గాలివాన బీభత్సం సృష్టించింది. దీంతో మానేరుపై నిర్మాణంలో బ్రిడ్జికి సంబంధించి 17,18 పిల్లర్ల మధ్యన ఉన్న గర్డర్లు నాలుగు కుప్పకూలాయి. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వంతెనకు సమీపంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. గత ఏప్రిల్ 22న కూడా గాలివాన బీభత్సంతో మూడు గర్డర్లు నేలకూలాయి. అప్పుడు ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ మోహన్‌నాయక్ వంతెనను సందర్శించారు. నాణ్యత లోపించిన గర్డర్లతోపాటు వాటి కింద ఏర్పాటు చేసిన చెక్కలను తొలగించాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశించారు. కాంట్రాక్టర్, ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో మళ్లీ గర్డర్లు కూలాయని పలువురు ఆరోపణలు చేశారు.

రైతుబంధు అమలు చేయాలి

జూలపల్లి, జూలై 2 : ఐదెకరాల లోపు వ్యవసాయ భూములకు రైతుబంధు పథకం అమలు చేయాలని మెజార్టీ రైతులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో మంగళవారం రైతుబంధు అమలు తీరుపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. డీసీవో రామానుజాచార్య, మానిటరింగ్ ఆఫీసర్ స్రవంతి, ఏవో ప్రత్యూష, వైస్ చైర్మన్ తోట ముత్తులింగం, డైరెక్టర్లు గడ్డం నర్సింహారెడ్డి, గుమ్మడి శంకరయ్య, పొట్టాల బీరయ్య, కొమ్మ ఐలయ్య, మద్దెల స్వామి, ఉయ్యాల వెంకటేశ్, సీఈవో గీస సురేశ్, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, కామరాజు, కొప్పుల మహేశ్, సిరికొండ కొమురయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

ఆపరేషన్ ముస్కాన్‌పై సమీక్షలో రామగుండం సీపీ శ్రీనివాస్

ఆపరేషన్ ముస్కాన్ బ్రోచర్ విడుదల చేస్తున్న సీపీ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 2: బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 1 నుంచి 31వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్ నిర్వహణపై రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్ టీమ్ పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సీఈ సమీక్ష జరిపారు. చిన్నారులతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరి చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుతో తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో నమోదైనా కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులుగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్‌పై నిఘా ఉంచాలన్నారు. కుటుంబాల నుంచి విడిపోయిన తప్పిపోయిన పిల్లలను గుర్తించడానికి దర్పన్ (షేషియల్ రికగ్నైజేషన్) అనే సాఫ్ట్‌వేర్ ఆప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, సీసీఎస్ ఏసీపీ వెంకటస్వామి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్లు శ్రీధర్, వహీద్, డీడబ్ల్యూఓ చిన్నయ్య, డీఎంహెచ్‌ఓ వినీత, డిప్యూ టీ డీఎంహెచ్‌ఓ కృపాబాయి, ఇతర విభాగాల అధికారులతో పాటు ఆపరేషన్ ముస్కాన్ టీమ్ పోలీసులు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కమిషనరేట్ పరిధిలో తనిఖీలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. వాహన ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, నెంబర్‌ప్లేట్ లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. పలువురికి జరిమానాలు విధించారు. పలు చోట్ల ప్రజ లకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి అక్రమ రవాణా నిషేధమని షీటీమ్ డయల్ 100 గురించి, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 2: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళల భద్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్లకు బానిసలై విద్యార్థులు విలువైన జీవితాలను కోల్పోడంతో పాటు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అనవసరపు లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. అపరిచితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్న విధానాలు, జాగ్రత్తలను వివరించారు. మహిళల భద్రత కోసం పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని ఎలాంటి ఆపద వచ్చిన 100 నెంబర్‌కు డయల్ చేస్తే లోకేషన్ ద్వారా చేరుకొని ప్రమాదం నుంచి కాపాడుతామన్నారు. ఇక్కడ ఎస్ఐ సుగుణాకర్, కళాశాల ప్రిన్సిపాల్ కటకం అంజయ్య, అధ్యాపకులు రజిత, శంకర్, సంపత్, రాజలక్ష్మి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

గోదావరిఖని, జూలై 2: నూతన బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా, కొత్త గనులను సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ఏఐటీయూసీ ఈ నెల 5న జిల్లా కేంద్రంలో